



# తెలివితేటల విలువ

## భానుమతీ రామకృష్ణ

### (ఆంధ్రజ్యోతి రజతోత్సవ సంచిక – 1985 - నుంచి పునర్ముద్రితం)

కొందరు తెలివి గల వాళ్ళని చూస్తే తెలివిలేని వాళ్ళకి వళ్ళుమంట! కొంతమంది తెలివిగలవాళ్ళకి ఒక్కోసారి ఎదురు చూడని చిక్కులూ, చీకాకులు తటస్థపడుతుంటాయి. అలాంటప్పుడు తెలివిలేని వాళ్ళుగా వ్యవహరించబడే వాళ్ళు భలే సంతోషపడిపోతుంటారు.



తెలివితేటలవిలువ

భానుమతీ రామకృష్ణ

కొందరు తెలివిగలవాళ్ళని చూస్తే తెలివిలేని వాళ్ళకి వళ్ళుమంట! కొంతమంది తెలివిగలవాళ్ళకి ఒక్కోసారి ఎదురుచూడని చిక్కులూ, చీకాకులు తటస్థపడుతుంటాయి. అలాంటప్పుడు తెలివిలేని వాళ్ళుగా వ్యవహరించబడే వాళ్ళు భలే సంతోషపడిపోతుంటారు.

తెలివిలేనివాళ్ళు అని ఎలా చెప్పగలం! అని కొందరికి సందేహం కలగవచ్చు! అలాంటప్పుడు ఒకేఒక గుర్తు! తెలివిగలవాళ్ళుగా పేరు ప్రఖ్యాతులు గడించిన ఎవరైనా ఏదో ఒక టైమ్‌లో బిజినెస్‌లోనో, ఎందులోనో పొరపాటున దెబ్బ తిన్నారంటే తెలివిలేనివాళ్ళుగా చెప్పకోబడే వాళ్ళు బ్రహ్మానంద పడిపోతూ కసితీరా పకపకా గట్టిగా నవ్వి కడుపులో వున్న అక్కసు వెళ్ళగక్కేస్తుంటారు!

మావారికి రావుగారనే చిన్ననాటి ఫ్రెండు న్నాడు. రావుగారు చాలా తెలివైనవాడూ బిజినెస్

మావారికి మరోక చిరాకు! తన డబ్బు నయా పైసాగూడా ఖర్చుపెట్టడు! యితర్లు సిగరెట్ ఆఫర్‌చేస్తే తాగుతాడు!... డ్రింక్‌కూడా అంతే!... తానుగా డబ్బిచ్చి కొనడు! మావారు చాలా మొగమాటం మనిషి! డబ్బు విషయంలో లెక్కచూట్టం అలవాటు లేదు! అందుకే బిజినెస్‌లో మా వారికి బుర్రలేదని రావుగారి అభిప్రాయం! అంతేగాదు తాను చాలాచాలా తెలివైనవాడననే అహంభావం గూడా జాస్తి రావుగారికి!... కాని భగవంతుడు యిలాంటి

తెలివైనవాళ్ళకు పక్కనే రిపేరు చేయలేని ఒక లోపంగూడా పెడతాడు! అదే రావుగారి తెలివి తేటలకొక పెద్ద దెబ్బ! రావుగారు ఎక్కడ

తెలివిలేని వాళ్ళు అని ఎలా చెప్పగలం. అని కొందరికి సందేహం కలగవచ్చు. అలాంటప్పుడు ఒకేఒక గుర్తు . తెలివి గల వాళ్ళుగా పేరు ప్రఖ్యాతులు గడించిన ఎవరైనా ఏదో ఒక టైమ్ లో బిజినెస్ లోనో, ఎందులోనో పొరపాటున దెబ్బతిన్నారంటే తెలివి లేని వాళ్ళుగా చెప్పుకోబడే వాళ్ళు బ్రహ్మానంద పడిపోతూ కసితీరా పకపకా గట్టిగా నవ్వి కడుపులో వున్న అక్కసు వెళ్ళగక్కేస్తుంటారు .

మా వారికి రావుగారనే చిన్ననాటి ఫ్రెండున్నాడు. రావుగారు చాలా తెలివైనవాడూ బిజినెస్ బాగా తెలిసినవాడు. రావుగారు తను మొదట్లో ఉద్యోగం చేస్తున్న కంపెనీనే కొనేశాడు తన తెలివితేటల్తో.

తనకున్న తెలివితేటలు ఎప్పుడూ బిజినెస్ లో దెబ్బతింటున్న మా వారికి లేవని "నువ్వు ఒట్టి ఫూల్ విరా." అంటూ చివాట్లు పెడుతూంటాడు. "పోరా ఫూల్. నీ అతి ఆశ నాకులేదు" అని పైకి మావారు అన్నప్పటికీ బిజినెస్ లో రావుగారు తెలివైన వాడనే జలసీ, ఉక్కురోషం ఒక్కంత మావారికి ఏమూలో వుందని నాకు తెలుసు. అయినా ఆ యిద్దరూ చిన్ననాటి స్నేహితులూ ఒకళ్ళనొకళ్ళు 'ఫూల్' అంటే 'ఫూల్' అనుకొంటుంటే యిద్దరి 'ఫూల్స్' మధ్య నేనెందుకు 'ఇంటర్ ఫీర్' కావడం అని వింటూ వూరుకొనేదాన్ని.

రావుగారు మంచి తెలివైనవాడు మాత్రమే గాదు బాగా బ్రతకనేర్చిన వాడు గూడా . అది మావారికి మరొక చిరాకు. తన డబ్బు నయాపైసా గూడా ఖర్చుపెట్టడు. యితర్లు సిగరెట్ ఆఫర్ చేస్తే తాగుతాడు.... డ్రింక్ కూడా అంతే... తానుగా డబ్బిచ్చి కొనడు. మా వారు చాలా మొగమాటం మనిషి . డబ్బు విషయంలో లెక్కచూట్టం అలవాటు లేదు. అందుకే బిజినెస్ లో మా వారికి బుర్రలేదని రావుగారి అభిప్రాయం. అంతేగాదు తాను చాలా చాలా తెలివైన వాడననే అహంభావం గూడా జాస్తి రావుగారికి.... కాని భగవంతుడు యిలాంటి తెలివైనవాళ్ళకు పక్కనే రిపేర్ చేయలేని ఒక లోపంగూడా పెడతాడు. అదే రావు గారి తెలివితేటలకొక పెద్ద దెబ్బ. రావుగారు ఎక్కడ కూర్చుంటే అక్కడ మాట్లాడుతూ నిద్రపోతాడు. అదీ బ్రహ్మాండమైన గురకలో. ఒకసారి రావుగారు బిజినెస్ పనిమీద కలకత్తా వెళ్ళవలసి వచ్చింది.

స్వతహాగా డబ్బు ఖర్చుపెట్టని పిసినారి గనక తాను తీసుకెళ్ళిన పదివేల రూపాయల కట్టా పెట్టెలో పెడితే బస్సులో కొట్టేస్తారని భద్రంగా 'ప్యాంట్' జేబులో పెట్టుకొని కూర్చున్నాట్ట.... తను వెళ్ళాల్సిన చోటికి ఆ బస్సు చేరడానికి కనీసం గంటన్నా పడుతుందట. అసలే ప్రయాణపు బడలికతో వున్న రావుగారు బస్సులో కూర్చోగానే చల్లటిగాలి తగలడంతో అలవాటు ప్రకారం మంచి కునుకు పట్టింది. ఎంతసేపైందో. కండక్టరు వచ్చి లేపితే లేచి జేబు చూసుకున్నాట్ట. ఏముంది. పదివేలు.

ఆ కాసేపు నిద్ర ఖరీదు పదివేలు. ఈ విషయం మావారి చెవిన పడగానె ఆవసరమైతేనే నవ్వే మా వారు ఆనందంతో కసికొద్దీ విరగబడి నవ్వారు. వాడికి మోకాల్లో వుంది బ్రెయిను అంటూ.

ఒకసారి మావారు ఏదో 'ఎక్విప్మెంట్' కొంటే తన సలహా లేకుండా మా వారు అవతల వాళ్ళు చెప్పినంత ధరకి కొనేశాడనీ, తనుంటే వేరే కంపెనీది అంతకంటే చీప్ గా యాభై వేలు ఆదా చేసేవాళ్ళనీ, డబ్బు పోగొట్టుకోవడం తప్ప బిజినెస్ తెలీదు అంటూ మా వార్ని చివాట్లేశాడు రావుగారు. కాని మావారు నలుగురు మంచి కంపెనీ అన్నచోటే కొన్నారు. అది చాలా పెద్దకంపెనీ బేరం చేస్తే బాగుండదురా ఫూల్ అన్నారు మావారు. నీకు బిజినెస్ తెలీదు పోరా ఫూల్ అన్నాడు రావుగారు. ఆ యిద్దరి ఫూల్స్ సంభాషణ వింటూ వూరుకున్నాను.

యిది జరిగిన వారంరోజుల్లోగానే రావుగారికి మరొక శృంగభంగం జరిగింది.

రావుగారు కొన్ని 'ఎక్విప్మెంట్స్' సినిమా షూటింగులకి అద్దెకిస్తుంటారు. వాడుకగా కంపెనీ వాళ్ళు వచ్చి యింట్లో రావుగారి మేనేజర్తోనో లేక పి.ఎ.తోనో చెప్పి తీసుకెళ్తుంటారు. ఎక్విప్మెంట్ షూటింగ్స్ కి రేపు ఫలానా 'ఎక్విప్మెంట్' కావాలని ఫలానా కంపెనీ వాళ్ళు అడిగారు. రేపు పదిగంటలకి వాళ్ళ మనిషి వస్తే పంపించెయ్యి అని చెప్పి వెళ్ళాట్ట.

రావుగారు చెప్పిన ప్రకారం ఆ ఫలానా కంపెనీ మనిషివని చెప్పి ఎవరో వచ్చి 'ఎక్విప్మెంట్' కావాలన్నాడు. రావుగారు చెప్పి వెళ్ళాడుగదా అని పనివాడు యిచ్చేశాడు.

నాలుగు రోజుల తర్వాత రావుగారు వచ్చారు. అదే 'ఎక్విప్మెంట్' కోసం ఆ కంపెనీ వాళ్ళే ఫోన్ చేశారు కావాలని. ఆ ఎక్విప్మెంట్ వాళ్ళ దగ్గరే వుందనుకొన్న రావుగారు ఖంగుతిన్నారు. చివరకు తేలిన విషయం ఆ తీసుకెళ్ళినవాడు ఆ కంపెనీ వాడు కాదనీ దొంగ అనీ.

ఒకటా రెండా. అది యాభైవేల రూపాయల ఖరీదు చేసే ఎక్విప్మెంట్.

అన్యాయంగా దొంగ వెధవ తీసుకెళ్ళి పోయాడమ్మా. అని రావుగారు 'ఫోన్'లో నాతో చెప్తూంటే ఆ సంగతి విన్న మావారు మరొకసారి 'హా హా హా' అంటూ సినిమా 'విలన్' లాగా గట్టిగా నవ్వుతూ "అంతే కావాలి. నాకు బుర్ర లేదంటాడా. వీడి బుర్ర వాడి మోకాల్లో వుంది." అంటూ ఫోన్ తీసుకుని రావుగార్ని మరికాస్త ఏడిపించారు.

ఆ తర్వాత ఒకరోజు ఫోన్ వస్తే మావారు స్నానం చేస్తూండడం వల్ల నేనే తీశాను. రావుగారు పాపం చాలా డల్ గా మాట్లాడారు. ఎలా వుంది బిజినెస్ అని అడిగాను. ఆ అంతా ఒకే నష్టంగా వుందమ్మా. ఎవడో పాతికవేలు యివ్వాలి. పక్కింట్లోనే వున్నాడు యిస్తా యిస్తా అంటాడు మూడేళ్ళు దాటిపోయింది అన్నాడు."నోటీసు యివ్వకపోయారా. అన్నాను ఖంగారు పడుతూ." ఆ అదే "టైమ్ బారయి పోయింది." అన్నాడు నవ్వుతూ యిది మావారు వింటే మరొకసారి హార్టీగా నవ్వుతారే. ఎందుకంటే ఎవరికో ఒకప్పుడు ఆపదలో మా వారు ఆదుకొని యిరవై వేల రూపాయలకి పూచీపడి హామీ పత్రం మీద సంతకం చేశారు. ఆ తీసుకున్న వాడు యివ్వకుండా మా వారి దగ్గర కలెక్ట్ చేసుకోమన్నాడు. మావారు యిచ్చి చేతులు కడుక్కున్నారు. యిది విన్న రావుగారు ఫూల్ లాగా నువ్వు సంతకం చెయ్యడం ఏంటి. అని చివాట్లు వేయడం నేవిన్నా. ఈ రోజు పాతికవేలు రావుగారు పోగొట్టుకొన్నారు చేబదుల్లా యిచ్చి.

టాపిక్ మార్చడానికి "అమ్మాయి, అల్లుడూ 'ఫారిన్' నుంచి వచ్చారు గదా అల్లుడు గారు యిక్కడ ఏదైనా బిజిబెస్ పెడ్తాడా." అన్నాను. దానికి రావుగారు నవ్వుతూ "ఆ ప్రస్తుతం ఆయన బిజినెస్ విజయా హాస్పిటల్లో బెడ్ లో వున్నాడు." అన్నాడు అదే అలక్ష్య ధోరణిలో నవ్వుతూ. నా గుండె గతుక్కుమంది.

'ఏమైందండీ అల్లుడుకీ. అని ఖంగారు పడుతూ అడిగాను. మళ్ళీ అదే అలక్ష్య ధోరణిలో రావుగారు నవ్వుతూనే "అబ్బే ఏం లేదండీ మొన్న అతనికి స్కూటర్ యాక్సిడెంట్ అయింది" అన్నాడు. నాకింకా ఖంగారు పట్టుకుని "స్కూటర్

యాక్సిడెంటా. ఏమైంది రావుగారూ?" "అబ్బే ఏం కాలేదండీ, అతని చెయ్యి విరిగింది. అంతే" అన్నాడు నవ్వుతూనే. ఏం మనిషి. చెయ్యి విరిగిందని చెప్పి నవ్వుతాడేంటీ. రావుగారు భలే తమాషా అయిన వ్యక్తి. "అయితే అమ్మాయి ఎక్కడుంది." "హాస్పిటల్లో ఆయన దగ్గిరే వుంది." అన్నాడు. నాదో చచ్చు ప్రశ్న అల్లుడికి దెబ్బ తగిలితే కూతురెక్కడుంది అని అడగడమే ఒక అర్థంలేని ప్రశ్న. నేనలాంటి తెలివిలేని ప్రశ్న వేయడానికి కారణం రావుగారు అల్లుడి చెయ్యి విరిగిందని నవ్వడమే. నాకు మతిపోయినట్లయింది. ప్రపంచంలో యిలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు గాభరాపడుతూ అడగడం, ఖంగారుగా బదులు చెప్పడం సహజం. కాని రావుగారికి అన్నీ సమానమే.

మా వారు వచ్చారు. ఈ సారి రావుగార్ని "ఏరా ఫూల్ అల్లుడికి కారు యివ్వకుండా స్కూటరెందుకిచ్చావ్." అన్నారు. "అతనికి స్కూటరే అలవాటు. పైగా నా కారు పాతికవేలు లాభానికమ్మేశాను మొన్ననే" అన్నాడు. అది విని మావారు విసుగుతో ఫోన్ పెట్టేస్తూ ఛాఛా. "పెన్నీ వైజ్ పౌండ్ ఫూలిష్" పన్లు చేస్తుంటాడు. పద హాస్పిటల్ కెళ్ళి అల్లుణ్ణి చూసొద్దాం. అంటూ మావారు చొక్కా వేసుకోడానికి గదిలోకి వెళ్ళారు. ఆ యిద్దరి స్నేహితుల మనస్థత్వాన్ని గురించి ఆలోచిస్తూ నిలబడ్డాను.

★★★

COMMENTS